జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 03 జనవరి 2026 పేజీలు : 14


7 లో..



## రీ-పోస్టుమార్టం జరపాలి

# అవగాహన చేసుకొని సమస్యను పరిష్కరించేందుకు

# ప్రయత్నించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ జనవరి 02(ప్రజా జ్యోతి ప్రతినిధి)

: పరిశీలన ద్వారా విషయాన్ని అవగాహన చేసుకొని సమస్యను పరిష్కరించేందుకు విద్యార్థులు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న "జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ అవార్డ్స్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో చక్రము, విద్యుత్, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ వంటి గొప్ప గొప్ప ఆవిష్కరణలు శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం వల్ల ఆవిర్భవించాయని అన్నారు. ఒక అంశంపై పరిశీలన ద్వారా అవగాహన కలుగుతుందని, ...మిగతా 2లో



# సాఫీ ప్రయాణమే... జీవితాలకు సేఫ్

**రోడ్డు నిబంధనలు పాటిస్తేనే సురక్షితం**
**సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



మిర్యాలగూడ,జనవరి 02,( ప్రజాజ్యోతి ):

సురక్షితమైన ప్రయాణాలతో జీవితాలు సురక్షితంగా ఉంటాయని, వేగం కంటే ప్రాణాలు ముఖ్యమని భావించి తగిన రోడ్డునిబంధనలను పాటించి ప్రయాణించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో మిర్యాలగూడ మోటర్ ...మిగతా 2లో

## ఏ ఆర్ టీ సెంటర్ లో ఏ ఐ ఎక్స్ రే

# మిషన్ ప్రారంభం

**క్షయ నిర్ధారణ కోసం ఎక్సరే ను సద్వినియోగం చేసుకోవాలి**
**మంచి పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యాంగా ఉండాలి**

2



## అంగన్వాడి భవనం, గిడ్డంగి నిర్మించాలని కలెక్టర్ కు వినతి అల్లందేవి చెరువు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్

2



2



## ఫార్మా కంపెనీల కాలుష్యంతో ప్రజలు అనారోగ్యం పాలు

**శాసనమండలిలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ధ్వజం**

# సాఫీ ప్రయాణమే... జీవితాలకు సేఫ్

### రోడ్డు నిబంధనలు పాటిస్తేనే సురక్షితం

### సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

(మొదటి పేజీ తరువాయి)

వెహికల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని



నిబంధనలనుఅతిక్రమించి వెళ్లరాదని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా తగిన భద్రతా ప్రమాణాలను పాటించాలని,వాటితో పాటు వాహనాలకు సంబంధించిన అన్ని కాగితాలను వెంట ఉంచుకోవాలన్నారు. ఎం వి ఐ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల ఒకటి నుండి 31వ తారీకు వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రతా మాసో త్సవాలలో భాగంగా ప్రతిరోజు పాఠశాలలు, కళాశాలలు,ఆర్టీసీ బస్టాండ్ తోపాటు ఆటో యూనియన్ లు తదితర విభాగాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మహిళలకు వాహనాలు ఇవ్వకూడదన్న అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రాజశేఖర్ రాజతో కలిసి గోడపత్రికలుఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ అలీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజేష్ మృతిపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో రీ-పోస్టుమార్టం జరపాలి

### బాధ్యులపై హత్య కేసు నమోదు చేసి ఉద్యోగం నుంచి తొలగించాలి

### రాజేష్ ది ముమ్మాటికి కస్టోడియల్ డెత్

### పోలీసులపై 302 సెక్షన్ కింద కేసు పెట్టాల్సిందే మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి మోహన్

కోదాడ టౌన్, జనవరి 2 (ప్రజా జ్యోతి):కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ మృతి ముమ్మాటికీ కస్టోడియల్ డెత్ అని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి మోహన్ స్పష్టం చేశారు. శుక్రవారం కోదాడలో పర్యటించిన మానవ హక్కుల వేదిక బృందం సభ్యులు మృతుడి తల్లితో పాటు చిలుకూరు పోలీస్ స్టేషన్, హుజూర్నగర్ జైలు అధికారుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ విచారణ పేరుతో పోలీసులు రాజేష్పై విచక్షణారహితంగా బలప్రయోగాన్ని ప్రయోగించారని ఆరోపించారు. తీవ్రమైన దెబ్బల వల్లే రాజేష్ ఆరోగ్యం క్షీణించి మరణించాడని, దీనిపై వాస్తవాలు వెలుగులోకి రావాలంటే మృతదేహాన్ని వెలికితీసి సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం నిపుణులతో రీ-పోస్టుమార్టం నిర్వహించాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన పోలీస్ అధికారులను వెంటనే విధుల్లోంచి తొలగించి, వారిపై సెక్షన్ 302 కింద హత్య కేసు నమోదు చేసి తక్షణమే బాధిత కుటుంబానికి 50 లక్షల రూపాయల పరిహారాన్ని అందించి వారి కుటుంబానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు స్పష్టం చేశారు. రాజేష్ మృతికి న్యాయం జరిగేంతవరకు మానవ హక్కుల



వేదిక అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు అక్కనపల్లి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి అద్దంకి దశరథ, ప్రసాద్, వెంకటరమణ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు భూక్య రవి నాయక్ , కర్ల కమల్, పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీల కాలుష్యంతో ప్రజలు అనారోగ్యం పాలు

### కొత్తగా ఫార్మా కంపెనీలకు అనుమతులు ఇవ్వద్దు

### స్థానిక నిరుద్యోగులకు కంపెనీలు ఉద్యోగాలు ఇవ్వడం లేదు జల వాయు కాలుష్యంతో మునుగోడు నియోజకవర్గం ప్రజలు ఆస్పత్రుల పాలు

### శాసనమండలిలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ధ్వజం

సంస్థాన్ నారాయణపురం, జనవరి 02, (ప్రజాజ్యోతి) :

మునుగోడు నియోజకవర్గంలోని ఫార్మా కంపెనీల వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, జల వాయు కాలుష్యం పెరిగిపోతుందని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం శాసనమండలిలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలోని గట్టుపల్ మండలం లో ఒక కంపెనీ నిర్మాణం లో ఉన్నదని, మునుగోడు మండలంలో కొన్ని కంపెనీలకు అనుమతులు ఇచ్చారని, చౌటుప్పల్ మండలంలో వందలాది ఫార్మా కంపెనీలు పనిచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఫార్మా కంపెనీలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేయడం వల్ల ఒకవైపు వాయు కాలుష్యం, మరోవైపు భూగర్భ జలాలు కాలుష్య కారకంగా మారిపోయాయన్నారు. భూగర్భ జలాలు పూర్తిగా కాలుష్య కారకంగా మారిపోయాయి అన్నారు. బోర్లలో కాలుష్యం వల్ల రంగు మారిన నీరు వస్తున్నది అన్నారు. ఈ కాలుష్య నీటి వల్ల పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రకరకాల వ్యాధులతో ప్రజలు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్ని రకాల నష్టాల గురి అవుతున్న స్థానిక ప్రజలకు మాత్రం కంపెనీలు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. ఇక్కడి భూములను నీటిని వాడుకుంటూ ఉపాధిని మాత్రం ఇతర రాష్ట్రాల వారికి కల్పిస్తున్నారని విమర్శించారు. కొత్తగా ఫార్మా కంపెనీలకు మునుగోడు నియోజకవర్గం లో అనుమతులు ఇవ్వవద్దని, నడుస్తున్న కంపెనీలను గ్రామాలకు దూరంగా తరలించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశ్రమల కాలుష్యాన్ని నియంత్రించాలని నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఏ ఆర్ టీ సెంటర్ లో ఏ ఐ ఎక్స్ రే మిషన్ ప్రారంభం

### క్షయ నిర్ధారణ కోసం ఎక్సరే ను సద్వినియోగం చేసుకోవాలి

### మంచి పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యాంగా ఉండాలి



నల్గొండ జనవరి 2(ప్రజా జ్యోతి)నల్గొండజిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు ఏ ఆర్ టీ సెంటర్ మరియు జిల్లా క్షయ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి వ్యాధిగ్రస్థులకు క్షయ నిర్ధారణ ఏ ఐ ఎక్స్ రే మిషన్ ను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. జి.నర్సింహా రావు నేత, మరియు డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,మరియు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.నర్సింహా రావు నేత మాట్లాడుతూ.. ఏ ఆర్ టి మందులు వాడే వాళ్ళు తప్పకుండా క్షయ నిర్ధారణ కోసం ఎక్సరే ను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని అందరు ఏ ఆర్ టి మందులతో పాటు మంచి పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యాంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్స్ , మరియు ఐ సి టి సి సూపరవైసర్ సంపతయ్య ,ఏ ఆర్ టి సిబ్బంది ,టీబీ సిబ్బంది మరియు ఆర్ ఏం ఓ లు, మరియు వివిధ స్వచ్ఛంద సంస్థ ల బాద్యులు మరియు హెచ్ ఐ వి బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనం, గిడ్డంగి నిర్మించాలని కలెక్టర్ కు వినతి అల్లందేవి చెరువు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్

సంస్థాన్ నారాయణపురం, జనవరి 02, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవి చెరువు గ్రామంలో చిన్నపిల్లల కోసం అంగన్వాడి భవనాన్ని, రైతుల కోసం గిడ్డంగిని నిర్మించాలని గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ను కోరారు. శుక్రవారం కలెక్టర్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అంగన్వాడి భవనం లేక పిల్లలు ప్రాథమిక పాఠశాలలోని వంట గదిలో చదువుకుంటున్నారని తెలిపారు. అలాగే అల్లం ది చెరువు నాగం వారి గూడెం గొల్లగూడెం గ్రామాల రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి గోదాముని నిర్మించాలని కోరారు. కలెక్టర్ హనుమంతరావు సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ సౌజన్య రాజు గౌడ్ తెలిపారు.



# అవగాహన చేసుకొని సమస్యను పరిష్కరించేందుకు పయత్నించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, ఆ విధంగా విద్యార్థులు చిన్నప్పటినుండే ప్రతి అంశాన్ని పరిశీలించాలని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని నిర్వహిస్తున్న రెండు రోజుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారు 284 ప్రదర్శనలు



ప్రదర్శిస్తుండగా, ఈ ప్రదర్శనలో పాల్గొంటున్న విద్యార్థులతో పాటు, ఇతర విద్యార్థులు సైతం అన్ని ప్రదర్శనలను బాగా పరిశీలించాలని కోరారు. జిల్లా స్థాయిలో ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు జాతీయ స్థాయిలో కనీసం 10 నుండి 15 వరకు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ తరగతి గదిలో విన్న అంశాలను ప్రయోగాత్మకంగా అమలు చేయడంలో వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు ఒక మంచి అవకాశం అని అన్నారు. కావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వాణి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి లక్ష్మీపతి, తదితరులు మాట్లాడారు.

# ఘనంగా ఎంపీ రఘువీర్ జన్మదిన వేడుకలు



**హాలియా,జనవరి2(ప్రజా జ్యోతి)**

:నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం హాలియా పట్టణంలో ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుపుకున్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. నల్లగొండ జిల్లాకు నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని ఆయన సేవలు అందించి అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కోరారు.జిల్లాలో రఘువీర్ రెడ్డి నాయకత్వం బలపడాలని భగవంతున్ని ప్రార్థించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, సర్పంచ్ కందుల మదన్ రెడ్డి,జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ చేరుపల్లి ముత్యాలు,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహీనుద్దీన్, తక్కెళ్ళపల్లి సైదులు,గడ్డం రమణయ్య,నామిని సుధాకర్, గార్లపాటి గోవర్ధన్,సర్దార్ నాయక్, పాంపాటి శ్రీనివాస్,షేక్ అన్వరుద్దీన్,ఎడవల్లి రంజిత్,దండ రామిరెడ్డి,వర్కాల మల్లారెడ్డి,పోలే మధుసూదన్,నసీరుద్దీన్,మేలోజు తారకం చారి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండాలలో పారిశుధ్య వారోత్సవాలుఫ్రైడే

గుండాల, జనవరి 02 (ప్రజా జ్యోతి):గుండాల గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య వారోత్సవాలను పురస్కరించుకుని ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గుండాల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇంటి ఆవరణలో ఉన్న గోళాలు, పాత టైర్లు,కొబ్బరి బోండాలు తదితర దోమలకు నివాసయోగ్యమైన ప్రదేశాలను తొలగించాలని సూచించారు. గోళాలలో నిల్వ ఉన్న నీటిని పారవేసి,బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల పెరుగుదలను అరికట్టే చర్యలు చేపట్టారు.అలాగే గ్రామపంచాయతీ చుట్టూ ఉన్న మోరీలు,ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండే గుంటలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది,ఆశా వర్కర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు.బీపీ,షుగర్ వంటి సమస్యలు ఉన్నవారు గుండాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య పరీక్షలు చేయించుకున్న అనంతరం,డాక్టర్ సూచించిన మందులనే వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మునోహర్,సూదగాని రామచంద్రయ్య గౌడ్, ఆవుల సురేందర్,ఐసిడిఎస్ సిబ్బంది సునీత,స్వర్ణలత,ఆశా వర్కర్లు కలమ్మ,సుజాతతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్య ద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

**కోదాడ టౌన్ ,జనవరి 2 (ప్రజా జ్యోతి):**

విద్య ద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, అందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీఓఏ) సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో టీజీఓఏ



సూర్యాపేట జిల్లా శాఖఆధ్వర్యంలో విద్యార్థులకు 1000 పెన్నులు నూతన సంవత్సరం కానుకగా బహూకరించారు. జిల్లాలోని పాఠశాలల్లో బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్గా ఈ పాఠశాలను గుర్తించిన సందర్భంగా, 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఈ



కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.గత సంవత్సరం మాదిరిగానేఉపాధ్యాయులుబాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ, జిల్లా స్థాయిలో పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ మాట్లాడుతూ, విద్యార్థులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. నూతన సంవత్సర కానుకగా పెన్నులు అందజేసిన టీజీఓఏ బాధ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కోదాడ మండల అభివృద్ధి అధికారి, టీజీఓఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీష్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ జానీ పాషా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకతాయిలపై ఉక్కుపాదం మహిళల భద్రతతో చెలగాటమా

**ఆకతాయిలకు పట్టణ సీఐ వార్నింగ్**

**పాన్ షాప్ లో మైనర్లకు సిగరెట్లు**

**గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు**

కోదాడ టౌన్ ,జనవరి 2 (ప్రజా జ్యోతి):కోదాడ పట్టణంలోని చెరువుకట్ట బజార్ ప్రాంతంలో ఆకతాయిల ఆగడాలు శృతి మించడంతో మహిళల సహనం కోల్పోయి . రోజువారీ పనుల నిమిత్తం బజార్‌కు వచ్చే మహిళలను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్న ఆకతాయిల దౌర్జన్యానికి ఇకపై బ్రేక్ పడింది.బాధిత మహిళలు శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగానే పోలీసులు మెరుపు వేగంతో స్పందించారు. పట్టణ సీఐ శివశంకర్ నేరుగా చెరువుకట్ట బజార్‌కు చేరుకుని పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడే ఆకతాయిలకు గట్టి హెచ్చరికలు జారీ చేసి, మహిళల భద్రతతో చెలగాటం ఆడితే చట్టం ఉక్కుపాదం



మోపుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీఐ శివశంకర్.మాట్లాడుతూ.మహిళలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు.ఆకతాయిల ఆగడాలకు తావు లేదు. ఎవరికైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించాలి" అని తేల్చిచెప్పారు.అదే సమయంలో చెరువుకట్ట బజార్ పరిసరాల్లో ఉన్న పాన్ షాప్‌లను కూడా సీఐ తనిఖీ చేశారు. మైనర్లకు సిగరెట్లు, గుట్కాలు, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని షాపు నిర్వాహకులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి షాపులను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.ఇకపై చెరువుకట్ట బజార్ ప్రాంతంలో నిరంతర పోలీస్ పర్యవేక్షణతో పాటు కఠిన పెట్రోలింగ్ కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. పోలీసుల దూకుడు చర్యలతో మహిళలు, స్థానికులు ఊరట చెందగా? ఆకతాయిలు, నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారుల్లో మాత్రం గుబులు మొదలైంది.

# మేకల బుచ్చమ్మ మృతి బాధాకరం : సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**.నడిగూడెం, జనవరి 2, ప్రజా జ్యోతి**

నడిగూడెం గ్రామానికి చెందిన మేకల బుచ్చమ్మ 80 అనారోగ్యంతో మృతి చెందటం చాలా బాధాకరమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మృతురాలి నివాసం వద్ద ఆమె పార్తివదేహం పై పూలమాలలేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజ్,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,నాగవరపు సరస్వతి రాము,గుండు మహీంద్ర ప్రసాద్,కాసాని గోపినాథ్, దున్నా మనీషా ప్రదీఫ్, కాసాని సతీష్ కాసాని శైలజ సతీష్, పోలేబోయిన విజయ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్, వేపూరి సుదీర్, గుండు విజయ రామారావు,కత్తి విజయ్,బిఆర్ఎస్ నాయకులు గౌస్, మేకల వీరబాబు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో జోరుగా పారిశుద్ధ్య వారోత్సవాలు

## అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు

సంస్థాన్ నారాయణపురం, జనవరి 02, ( ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా గ్రామాలలో పారిశుద్ధ్య వారోత్సవాలు జోరుగా సాగుతున్నాయి. అన్ని గ్రామాలలో సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది తో కలిసి వీధులలో తిరుగుతూ పారిశుద్ధ్యం పనులను చేపట్టారు. మురుగు కాలువలను పరిశుభ్రం చేస్తున్నారు. మొక్కలు చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నారు. మంచినీటి సౌకర్యం కోసం బోర్లను మోటార్లను రిపేర్లు చేస్తూ ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నారు. శుక్రవారం





ప్రత్యేకంగా ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలను చేపట్టారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కొత్తపేట కాలనీలో పాలకవర్గ సభ్యులు పర్యటించారు. అంగన్వాడి కేంద్రం 5 లో ఎన్ హెచ్ ఈ డి కార్యక్రమంలో భాగంగా తల్లులకు గర్భిణీలకు అవగాహన కల్పించారు. గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు ఉప్పల లింగస్వామి, నీళ్ల శంకర్, సింగపంగా రమేష్, పట్నం బాలకృష్ణ, చిలువేరు శంకర్, చింతల సత్యనారాయణ అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని తల్లులకు గర్భిణీలకు పిల్లలకు బాలామృతం గుడ్లు, పోషకాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడి భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. అల్లం దేవి చెరువు గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచి సుర్వి సౌజన్య రాజు గౌడ్ పాలకవర్గ సభ్య లు ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చిమిర్యాల గ్రామంలో గ్రామ సర్పంచ్ ఉప్పల రమేష్ పాలకవర్గ సభ్యులు, వాచ్య తండాలో సర్పంచ్ వాంకుడు శోభా సుధాకర్, పాలకవర్గ సభ్యులు తదితరులు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు.

# హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనటానికి నిదర్శనం

### కుల మతాలకు అతీతంగా స్వాములను శబరికి సాగనంపినయువ నాయకుడు ఇల్యాస్ మొహమ్మద్

**భువనగిరి, జనవరి 2(ప్రజాజ్యోతి,)**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం,అనంతరం గ్రామం నుండి శబరి కి బయలు దేరిన అయ్యప్ప,స్వామి భక్తులకు దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పరిశీలించి సాగనంపిన యాదాద్రి భువనగిరి జిల్లా యువ,నాయకుడు ఇల్యాస్ మొహమ్మద్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ని రోజులు స్వామి మాల ధరించి ఎంతో భక్తి



శ్రద్దలతో,కఠోర దీక్షలు నిర్వహించి నేడు స్వాములందరు శబరి కి వెళ్లడం జరిగిందని అన్నారు. అదే విధంగా స్వాములతో భాగ స్వామ్యం కావడం సంతోషకరమైన విషయమని అన్నారు.అలాగే స్వాములందరు క్షేమంగా శబరి కి వెళ్లి అన్ని కార్యక్రమాలు దిగ్విజయం గా పూర్తి చేసుకొని తిరిగి రావాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమం లో గురు స్వాములు,సింగిరెడ్డి సుధా మోహన్ రెడ్డి,ముని, స్వాములు కత్తి స్వాములు తదితరులు పాల్గొన్నారు..

## తిథి భోజనానికి చేయూతనందిస్తాం.!

హాలియా,జనవరి2(ప్రజా జ్యోతి)తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం నూతనంగా తిథి భోజనాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునివ్వడంతో తాము కూడ తమ వంతు చేయూతనందిస్తూ విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేస్తానని పులిమామిడి గ్రామ సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి,మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అదేవిధంగా గ్యాస్ కనెక్షన్ అందజేస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్ లను ప్రధానోపాధ్యాయురాలు అన్నబత్తుల శైలజ, ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ధనమ్మ,ఉపసర్పంచ్ రాధా, జానారెడ్డి,ఉపాధ్యాయులు నరసింహ చారి,రవీంద్రాచారి,కొల్లు శ్రీనివాస్ రెడ్డి,రవీందర్,సంధ్య, ఉమారెడ్డి,వినోద తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎస్సై,సి ఐ కి సన్మానం...

**...మోతె జనవరి 2( ప్రజా జ్యోతి ):**

మోతె మండలంలోని సర్వారం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన మూడ్ నాగేష్‌తో పాటు బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వర్ రావు మండల ఎస్సై అజయ్ కుమార్, సర్కిల్ సీఐ రామకృష్ణ రెడ్డిని



మర్యాదపూర్వకంగా సన్మానించారు.ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అభినందనీయమని పేర్కొంటూ, ప్రజల కోసం పోలీసులు అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో పోలీసు?ప్రజల సమన్వయం మరింత బలపడాలని వారు ఆకాంక్షించారు.

# చద్దన్నం... పరమౌషధం !!



**హాలియా,జనవరి2(ప్రజా జ్యోతి)**

:పెద్దల మాట .. చద్దన్నం మూట.. ఈ మాట తాతల నాటిది.చద్దన్నం తిన్నందుకే ఇంత సత్తువతో ఉన్నామని పెద్దలు చెప్తుంటారు. అంత గొప్ప పోషకాలు ఉన్న చద్దన్నం ఫ్రాంచైజ్ సెంటర్ ను హాలియా పట్టణంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోవడంతో ఆరోగ్య సమస్యలు సంభవిస్తున్నాయని అన్నారు.చద్దన్నం లో మెగ్నీషియం కాలుష్యం విటమిన్లు కలిగి ఉంటాయని వీటితోపాటు రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఒకప్పుడు చద్దన్నాన్ని సులభంగా తీసుకునేవారు ప్రస్తుతం వైద్యులు చెబుతుండడంతో ప్రతి ఒక్కరు అలవాటు చేసుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,చాపల నరేందర్ ఎడవల్లి రాంబాబు, నకిరేకంటి సైదులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసు అధికారుల సత్కారం

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శివ పార్వతి ఫిష్ కంపెనీ అధినేత

**నాగార్జునసాగర్ జనవరి 02 ప్రజా జ్యోతి**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నాగార్జునసాగర్ శివ పార్వతి ఫిష్ కంపెనీ అధినేత తాతారావు శుక్రవారం పలువురు పోలీసు అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం శాలువాతో ఘన సన్మానించారు,ఈ సందర్భంగా ఆయన తొలుత నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య ను వారి కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం వారిని శాలువాతో ఘనంగా సత్కరించి,శ్రీ వేంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు, అదేవిధంగా,మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ రాంబాబును కూడా ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు,వారిని శాలువాతో సన్మానించి స్వామి వారి ఫోటోను బహుకరించారు,ఈ కార్యక్రమంలో రమణ అప్పలరాజు,కాశరావు తదితరులు ఉన్నారు.





# ఘనంగా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎంపీ నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకులు కర్ణ శరత్ రెడ్డి





నాగార్జునసాగర్ జనవరి 2 ప్రజా జ్యోతి

నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కర్ణ శరత్ రెడ్డి ఎంపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం ఎంపీ రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి వేడుకలు నిర్వహించారు,ఈ పుట్టినరోజు వేడుకల్లో నియోజకవర్గం నుంచి తరలివచ్చిన పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఎంపీకి శుభాకాంక్షలు తెలపడానికి ఆయన నివాసానికి పోటెత్తారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కర్ణ శరత్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లా అభివృద్ధిలో మరియు ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంపీ రఘువీర్ రెడ్డి ఎంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు,ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు,ఎంపీ నాయకత్వంలో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కర్ణ దామోదర్ రెడ్డి,కర్ణ అంకిత రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎంపీ రఘువీర్ జన్మదిన వేడుకలు

హాలియా,జనవరి2(ప్రజా జ్యోతి)నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శుక్రవారం హాలియా పట్టణం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హైదరాబాద్ కు వెళ్లి ఎంపీ రఘువీర్ నివాసం వద్ద అభిమానుల మధ్యలో శాలువా కప్పి ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్ మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాండు నాయక్, సిద్దు యాదవ్,రాజ్ గౌడ్, వినోద్,కరెడ్ల నరసింహ,రాజశేఖర్, బాలకృష్ణ,మహేష్,శ్రీకాంత్,శ్రీహరి, సత్యం,నిఖిల్,విశ్వనాథ్,గోపి, సాయి యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మాయిలకు స్వీయ రక్షణ శిక్షణ అవసరం

నాంపల్లి,జనవరి,02(ప్రజా జ్యోతి)

:అమ్మాయిలు తమ స్వీయ రక్షణకై రక్షణ విధానాలను నేర్చుకోవడం ద్వారా తమను తాము ఆపద సమయాల్లో కాపాడుకోవచ్చని నాంపల్లి మండల ప్రత్యేకాధికారి దేవరాజు పేర్కొన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ ప్రశిక్షణ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాంపల్లి మండలంలో కేజీబీవీ, యుపిఎస్ దామెర, జెడ్పిహెచ్ఎస్ నాంపల్లి, జెడ్పిహెచ్ఎస్ పసునూరు పాఠశాలలో స్వీయ రక్షణను దేవరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీయ రక్షణ శిక్షణ వారానికి 3సార్లు, నెలకు 12 సార్లు, శిక్షణ 3 నెలల్లో స్వీయ రక్షణ శిక్షణ ఉంటుందని తెలిపారు. అమ్మాయిలకు నేటి సమాజంలో తమను తాము రక్షించుకోవడానికి స్వీయ రక్షణ చాలా అవసరం అన్నారు. విద్యార్థినీలకు ఆపద సమయంలో ధైర్యంగా సమస్యలు ఎదుర్కోవడంలో స్వీయ రక్షణ ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థినీలు ఇట్టి శిక్షణ నిర్లక్ష్యం చేయకుండా, పట్టుదల, క్రమశిక్షణతో నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థినీలు ఎలాంటి వేధింపులకు గురైన నిర్భయంగా ముందుకు వచ్చి డయల్ 100కి సమాచారం అందించాలని సూచించారు. అలాగే యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని తెలిపారు. మత్తు పదార్థాలను తీసుకోవడం ద్వారా నేరాలకు పాల్పడే అవకాశం ఉండదని, వాటికి ఎవరు బానిస కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె మల్లికార్జునరావు, ఎస్ ఓ అరుణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# ముత్తిరెడ్డి కుంటలో బిజెపి జెండా ఆవిష్కరణ

మిర్యాలగూడ, జనవరి 02,( ప్రజాజ్యోతి ):మిర్యాలగూడ పట్టణంలోని ముత్తిరెడ్డి కుంట 19 వ వార్డులో నూతనంగా ఏర్పాటుచేసిన బిజెపి పార్టీ దిమ్మె వద్ద శుక్రవారం ఇటీవల పార్టీలో చేరిన చిలుకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ జెండానుఆవిష్కరించారు. ఈ సందర్బంగా రాష్ట్ర నాయకుడు సాధినేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జాతీయభావంతో ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగి, అభివృద్దే ప్రామాణికంగా సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ తో పని చేస్తున్న పార్టీ బీజేపీ అని అన్నారు తెలంగాణ రాష్టంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందన్నారు. దానికోసం ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నక్క రవిబాబు,తుమ్మలపల్లి హనుమంతరెడ్డి,రేపాల పురుషోత్తం రెడ్డి,బంటు సైదులు,చిలుకూరిశ్యామ్, పట్టణ అధ్యక్షుడు బంటు గిరి,ఎడ్ల రమేష్, పున్న పుష్ప,రాజిరెడ్డి, బాషా, సోములు,సీతారామ్ రెడ్డి, అశోక్, పాల్గొన్నారు.



# బాలమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..

నూతనకల్.. జనవరి 02 ప్రజా జ్యోతి :మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాతంగి బాలమ్మ శుక్రవారం మృతి చెందారు.వారి పార్థివదేహానికి సర్పంచ్ ఇమ్మడి జయకుమార్ పార్టీ జెండాను కప్పి పూలమాలను వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతంగి బాలమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కుంట చంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్,వార్డు సభ్యులు పాల్వాయి రాములు,గంగదారి శ్రీధర్,మాతంగి మహేష్,మాతంగి మల్లయ్య,కుంట పవన్ రెడ్డి, పాల్వాయి వెంకన్న,మాతంగి సాయి,మాతంగి శ్రీను,పాల్వాయి పరశురాములు,పాల్వాయి లింగయ్య,పాల్వాయి జయమ్మ తదితర కాంగ్రెస పాల్గొన్నారు.



### సంస్థాన్ నారాయణపురం లో కోతులను పట్టిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం, జనవరి 02, (ప్రజాజ్యోతి) : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి గ్రామంలోని కోతులను పట్టిస్తున్నారు. గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని ఎన్నికల ముందు ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పల జయలక్ష్మి లింగస్వామి దృష్టి కి తీసుకురాగా సర్పంచ్ గా గెలిపిస్తే కోర్తులను పట్టిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి సర్పంచ్ గా గెలవడంతో కోతులు పట్టే వారిని పిలిపించారు. వారు శుక్రవారం నుంచి కోతులను పట్టడం ప్రారంభించారు.



### నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి: సర్పంచ్ మారోజు పార్వతమ్మ.

నడిగూడెం, జనవరి 2 ,ప్రజా జ్యోతి నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కరివిరాల గ్రామ సర్పంచ్ మహారాజు పార్వతమ్మ అన్నారు.. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో గల తాసిల్దార్ రామకృష్ణారెడ్డిని, స్థానిక ఎస్సై అజయ్ కుమార్, ఎంపీ ఓ విజయ కుమారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో: ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, కరివిరాల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గార్లపాటి సురేందర్ రెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ పాతకోట్ల రవి, శ్రీనివాస్ రెడ్డి గద్దల పుల్లయ్య, షేక్ జానీ పాషా, తదితరులు పాల్గొన్నారు..



# రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో క్రీడా సంబరాలు

### నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నాగార్జున సాగర్ జనవరి 2 ప్రజా జ్యోతి

నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కొని నాగార్జునసాగర్ నియోజకవర్గంలో క్రీడాభిమానులకు ఉత్సాహాన్ని నింపేలా నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను వి ఆర్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు మాజీ జడ్పిటిసి కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,వైన్స్ ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి టోర్నమెంట్‌లుదోహదపడతాయని పేర్కొన్నారు.కుందూరు రఘువీర్ రెడ్డి ప్రజాసేవా దృక్పథాన్ని గుర్తుచేస్తూ,ఆయన జన్మదినోత్సవాన్ని క్రీడా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు.ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు,టోర్నమెంట్ అంతటా క్రీడాస్ఫూర్తి,స్నేహభావం,ఐక్యత ఉట్టిపడేలా కార్యక్రమాలు





కొనసాగనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈర్ల రామకృష్ణ,వెంకటేశ్వర్లు,ఈర్ల రాంబాబు, రామకృష్ణారెడ్డి,మద్దూకూరి రాంబాబు, ఓబీసీ నాయకులు జంగయ్యతో పాటు పలువురు,యువ నాయకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేదల కడుపు కొట్టే విధంగా కేంద్రం విధానాలు

### రౌండ్ టేబుల్ సమావేశంలో జూలకంటి



మిర్యాలగూడ,జనవరి 02,( ప్రజాజ్యోతి )

:పేదల కడుపు కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, వాటిని ఉద్యమాలతో తిప్పి కొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక సీఐటీయూకార్యాలయంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాది హామి పథకాన్ని నీరుగార్చేందుకు వీబీజీ,రాంజీ పథకం తీసుకొచ్చారనిఆరోపించారు.మహాత్మగాంధీ పేరును తొలగించి ఉపాది హామి పథకానికి నిధులుతక్కువ చేసి పేదలకు ఉపాది లేకుండా చేస్తున్నారని విమర్శించారు. పేదల కడుపు కొట్టే విధంగా కేంద్రం నిర్ణయాలు ఉన్నాయన్నారు.ఉపాది హామి చట్టాన్ని కాపాడుకో వాలని,విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన సవరణ చట్టాన్నిఉపసంహరి ంచుకోవాలన్నారు.విద్యుత్ ను ప్రైవేట్ పరం చేసిపేదలపై భారం మోపేందుకు ప్రయ త్నిస్తున్నారన్నారు.ఉత్పత్తి రంగంలో కీలకంగా ఉండే కార్మికుల సంక్షేమం, అభివృద్ధిని తూట్లు పొడిచేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని ఆరోపించారు.పాత చట్టాలను రద్దు చేసి నాలుగు కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు.8గంటల పని విధానానికిబదులు 12 గంటలు పనిచేయించు కోవాలని చూస్తున్నారని ఆరోపించారు.లేబర్ కో డ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.దీనిపై అన్నిరాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు,కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున్న ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, సైన్స్ విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మువ్వా రామారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డాక్టర్ జె.రాజు, ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకుడు వస్కుల మట్టయ్య. డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, అంజయ్య, చాంద్ పాషా, సీతారాములు, తిరుపతి రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య,ఆయా పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో నూతన సర్పంచులకు ఘన సన్మానం



నాంపల్లి,జనవరి, 02(ప్రజా జ్యోతి):ఇటీవలే జరిగిన గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల్లో మండలంలోని 32 గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరిచయ సమావేశ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నాంపల్లి మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ శర్మ, తహసీల్దార్ గూగులోతు దేవా సింగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ పరిచయ కార్యక్రమం అనంతరం అధికారులు, నూతన సర్పంచులకు శాలువాలు, పూల దండలతో ఘనంగా సత్కరించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు దిశా నిర్దేశం చేశారు. సర్పంచులు తమ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాల విషయంలో పూర్తి సహకారం సర్పంచులకు అందిస్తామని అధికారులు అన్నారు. పలువురు సర్పంచులు మాట్లాడుతూ తమ గ్రామాభివృద్ధి కొరకు అధికారుల, ప్రజల సహకారంతో కృషి చేస్తామని సర్పంచులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శులు, 32 గ్రామపంచాయతీల నూతన సర్పంచులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కరివిరాల ఆదర్శ పాఠశాలలో ప్యానల్ బృందం తనిఖీ

నడిగూడెం ,జనవరి 2 ,ప్రజా జ్యోతి

నడిగూడెం మండలం కరివిరాలలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను శుక్రవారం ప్యానల్ తనిఖీ బృందం సందర్శించింది. డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సారధ్యంలోని ఈ బృందం పాఠశాలలోని విద్యా ప్రమాణాలను, వసతులను క్షుణ్ణంగా పరిశీలించింది.సమగ్ర తనిఖీ రికార్డుల పరిశీలన?ఉదయం ప్రార్థన సమయం నుండి సాయంత్రం పాఠశాల ముగిసే వరకు బృందం సభ్యులు పాఠశాలలోనే ఉండి వివిధ అంశాలను అధ్యయనం చేశారు. ప్రధానంగా:?పాఠశాలలోని అకడమిక్ రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేశారు.?సైన్స్ ల్యాబ్స్, డిజిటల్ తరగతి గదులను సందర్శించారు.?ఉపాధ్యాయుల బోధనా విధానాలను, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని గమనించారు.?మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి మాట్లాడారు.?చదువే ఆయుధం: డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి?ఈ సందర్భంగా ప్యానల్ కన్వీనర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత శిఖరాలను



అధిరోహించాలంటే 'చదువు' అనే ఆయుధం ఎంతో అవసరమని ఉద్ఘాటించారు. క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారానే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల ప్రగతి, క్రమశిక్షణ మరియు పరిశుభ్రత పట్ల తనిఖీ బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. మెరుగుదల కోసం కొన్ని కీలక సూచనలు, సలహాలు అందించారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. సాయి ఈశ్వరి, ప్యానల్ సభ్యులు గురుచరణ్, రమేష్, వాసు, షరీఫ్, సైదులు గౌడ్, కృష్ణప్రియ, నిర్మల మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటం

హాలియా,జనవరి2(ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం హాలియా పట్టణంలోని సుందరయ్య భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ చట్టాలతో సామాన్యులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు.2005 శ్రీనీ వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి పేదల పొట్టలు కొట్టే విబిజీ రాంజీ చట్టం తేవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.కార్పోరేట్లకు దేశ సంపదను దోచి పెట్టే



విధానాలను ఎండగట్టాలని ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దుచేసే వరకు పోరాడాలని డిమాండ్ చేశారు. .కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే .బషీర్,జటావత్ రవి నాయక్, దుబ్బ రామచంద్రయ్య,ధైద శ్రీను, కందుకూరి కోటేష్,కొమండ్ల గురవయ్య,నల్ల బోతు సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టుపై నుండి పడి గీతకార్మికునికి తీవ్ర గాయాలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 02 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీ పరిధిలోని ముక్తపూర్ గ్రామంలో తాటిచెట్టు ప్రమాదం కలకలం రేపింది. గ్రామానికి చెందిన ఇట్టమోని పాండు రోజువారీగా కల్లుగియడానికి తాటిచెట్టు ఎక్కగా పైనుండి అకస్మాత్తుగా కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అప్రమత్తమై ఆయనను హుటాహుటిన భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బిబినగర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ సంఘటనతో ముక్తపూర్ గ్రామంలో ఒక్కసారిగా ఆందోళన వాతావరణం నెలకొంది. కల్లు గీతకార్మికులు తాటిచెట్లపై పని చేయడం వల్ల జరుగుతున్న



ప్రమాదాలు గ్రామస్థులను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ఇప్పటికే గతంలో కూడా పలువురు తాటిచెట్లపై నుంచి పడిపోవడంతో తీవ్రమైన గాయాల పాలై ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో మరోసారి ఇలాంటి ఘటన జరగడంతో గ్రామంలో భయం మరింత పెరిగింది.ప్రత్యేకించి ఉపాధి కోసం తాటిచెట్లపై ఆధారపడుతున్న కార్మికులకు సరైన భద్రతా చర్యలు లేకపోవడం ప్రధాన కారణంగా గ్రామస్థులు పేర్కొంటున్నారు. తాడులు, భద్రతా పరికరాలు లేకుండా ఎత్తైన తాటిచెట్లపై ఎక్కడం ప్రాణాపాయంగా మారుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, తాటిచెట్లపై పని చేసే కార్మికులకు భద్రతా పరికరాలు అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.తాటిచెట్టు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో సంబంధిత శాఖలు స్పందించి తగిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, భద్రతా నిబంధనలు అమలు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ఇలాంటి ప్రమాదాలు మరిన్ని కుటుంబాలను కష్టాల్లోకి నెట్టే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్డీఓకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్

కోదాడ టౌన్, జనవరి 2 (ప్రజా జ్యోతి):కోదాడ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోదాడ ఆర్డిఓని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఎప్పుడు ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరరీ సట్టు రాధిక, పులి శ్రీనివాస్, మట్టపల్లి మహేష్,



గంటేపొంగు విక్రమ్, వెంకట్, నగేష్, ప్రసాద్, రఫీ, నల్లమల్ల సైదులు, వనపర్తి నాగరాజు, దుగ్యాల సతీష్, అరవింద్, దుద్దేల నాగార్జున, పెడిమర్తి సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ రఘువీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## తిరుమలగిరి సాగర్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**నాగార్జునసాగర్ జనవరి 2 ప్రజా జ్యోతి**







నల్లగొండ పార్లమెంట్ సభ్యులు,యువనేత కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు,తిరుమలగిరి (సాగర్) మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,పార్టీ శ్రేణులు,నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంపీ రఘువీర్ రెడ్డికి,పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలో జన్మదినాన్ని పురస్కరించుకుని భారీ కేక్ కట్ చేశారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ,నల్గొండ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న యువనేత రఘువీర్ రెడ్డి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,వైస్ ప్రసాద్,ముని నాయక్,సర్పంచ్ లు పగడాల పునమ్మ సైదులుబిక్కు,పూల బిచ్యాలు,తులసి శౌరి,గోపాల్, సక్రి శంకర్,లక్ష్మి సైదులు,చిన్నిభీలు,శ్రీనివాస్ గౌడ్,సోని శంకర్,శ్రీనివాస్ రెడ్డి,అమాలి బాలు,సరోజ కిషన్,పికిలి సీనా,బోడక,భగవాన్ నాయక్,లాలు నాయక్,నాగిరెడ్డి,గురు నాథం,అనుముల అంజి,హరి నాయక్,జబ్బార్, యాదగిరి రెడ్డి, పాండు రంగా,రమేష్,అక్రమ్,వె ంకన్న, సర్దార్,రాములు,రాజు,బాబు,లక్ష్మా, నాగేశ్వర్ రావు,వెంకట్,ఈ వేడుకల్లో నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతి నిధులు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘఆటోపాల్టి ఒకరు మృతి పలువురికి గాయాలు

కోదాడ, జనవరి 02:ట (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన వ్యక్తి మేళ్లచెరువు పెట్రోల్ పంపు సమీపంలో ఆటో పల్టీ పడి మృతిచెందిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే పెంటే వెంకటమ్మ రోజువారి మాదిరిగానే శుక్రవారం కూడా మేళ్లచెరువు పరిసర ప్రాంతంలో టీజీ 29 టీ 4835 నెంబర్ గల ఆటోలో రోజువారి మాదిరిగానే కూలికి వెళుతుండగా మేళ్లచెరువు సమీపంలో గల పెట్రోల్ పంపు వద్ద ఆటో అదుపుతప్పి పల్టికి పడటంతో పెంటే వెంకటమ్మ అక్కడికక్కడే మృతిచెందగా పాలపాటి మంగమ్మ కాలు విరగడం జరిగింది. ఆటోలో 9 మంది జనాభా ఉన్నారు.మిగతా వారికి చిన్న చిన్న గాయాలు అయినాయి. ఫస్ట్ ఎయిడ్ నిమిత్తం వాళ్ళని మేళ్లచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.



# హిందూ దేవతలను, మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన యూ ట్యూబర్ అన్వేష్

**పాలకవీడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన నక్కా శ్రీను**

పాలకవీడు, జనవరి 2(ప్రజా జ్యోతి):శుక్రవారం సూర్యాపేట జిల్లా పాలకీడు పోలీస్ స్టేషన్ నందు ఎస్సై ఆర్ కోటేష్, కునక్క ,శ్రీనివాస్ యూట్యూబర్ అన్వేష్ పై ఫిర్యాదు చేశారు. నక్క ,శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ యూట్యూబర్ అన్వేష్ డిసెంబర్ 28 వ తేదీన తన యూట్యూబ్ ఛానల్ ద్వారా భారతదేశంలోని హిందూ దేవి దేవతలను హిందూ మహిళలను కించపరుస్తూ మతాల మధ్య విదేశాలను రెచ్చగొడుతూ మనుషులను హత్య చేయండి అని బహిరంగ వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో హింసను ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేయడం సమాజ శాంతి భద్రతలకు సుస్థిరతకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తున్నాడు ఇదే విధంగా నటుడు శివాజీ సనాతన ధర్మానికి అనుగుణంగా మహిళలు చీర కట్టుకొని నిండుగా ఉండాలి అన్నందుకు నటుడు శివాజీని చంపేయాలని ఎక్కడ కనపడితే అక్కడ పీక నరకాలని ప్రజలకు పిలుపునిచ్చాడు హిందూ ఆలయాలపై అర్ధ నగ్నంగా ఫోటోలు ఉంటాయి కాబట్టి ఆలయాలను ధ్వంసం చేయాలని వ్యాఖ్యలు చేయడం జరిగింది కావున శుక్రవారం సూర్యాపేట జిల్లా పాలకీడు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు వెంటనే ఈ ఫిర్యాదు పై విచారణ చేపట్టి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారుఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రామావత్ నరినాయక్, బిజెపి గిరిజన మోక్ష జిల్లా నాయకుడు మలావత్ లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# పురపాలక ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు సంసిద్ధంగా ఉండాలి

**ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికలకు ఎప్పుడు నోటిఫికేషన్ వెలువడిన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి**





**నల్గొండ జనవరి 02(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: పురపాలక ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంసిద్ధంగా ఉండాలని, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్ లో మున్సిపల్ కమిషనర్లతో రానున్న మున్సిపల్ ఎన్నికల పై సంసిద్ధత సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికలకు ఎప్పుడు నోటిఫికేషన్ వెలువడిన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎలాంటి లోపాలు లేకుండా జరగాలని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా ఉండాలని, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, మౌలిక వసతులు, సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలు, భద్రతా చర్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకొని సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. అదేవిధంగా, ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు కావాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో చేపట్టిన ఏర్పాట్లను వివరించగా, అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు చేశారు. మున్సిపల్ కమిషనర్లు సమావేశంలోసాబ్ అహ్మద్, మల్లేశం, శ్రీనివాస్, రామదుర్గా రెడ్డి, సుదర్శన్, దండు శ్రీనివాస్, రంజిత్, తదితరులు హాజరయ్యారు.

# ఓటరు జాబితాను పునః పరిశీలన చేయాలి

**ఓటరు జాబితాలో ఏలాంటి తప్పులు లేకుండా నూటికి నూరు శాతం పారదర్శకంగా ఉండాలి మున్సిపాలిటీలలో ప్రచురించిన ఓటరు జాబితా పై ఈనెల 5 వరకు అభ్యంతరాలను స్వీకరించాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్గొండ జనవరి 02 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను పునః పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన తన చాంబర్ లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో ఏలాంటి తప్పులు లేకుండా నూటికి నూరు శాతం పారదర్శకంగా ఉండాలని, అందువల్ల ఈ నెల 1 న మున్సిపల్ వార్డుల వారిగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను మున్సిపల్ కమిషనర్లు, బి ఎల్ ఓలు, వార్డ్ ఆఫీసర్లు పునః పరిశీలన చేయాలని చెప్పారు. ప్రస్తుతం ప్రచురించిన ఓటరు జాబితా ఈసీఐ ఆదేశాలకు మేరకు తయారు చేసిన ఓటరు జాబితాలో పురుష, మహిళ ఓటర్లు సరిపోయేలా ఉండాలని అన్నారు. ఆయా వార్డుల వారిగా రూపొందించిన ఓటరు జాబితాలో ఓటర్ల వివరాలు ఇంటి నెంబర్ల ప్రకారం ఉన్నాయో లేదో చూడాలన్నారు. ఒక వార్డులోని కుటుంబ సభ్యులు అదే వార్డులో ఉండేలా చూడాలని, ఒక వార్డులో నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ ఓటర్లు లేకుండా చూడాలని, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గుర్తించిన రిటర్నింగ్ అధికారులు చురుకుగా, పూర్తి అవగాహనతో ఉండేవారిని ఎంపిక చేయాలని, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన ఇండెలిబుల్ ఇంక్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతమున్న ఓటరు జాబితాలో ఎట్టి పరిస్థితులలో సవరణకు అవకాశం లేదన్న విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన వెల్లడించారు. మున్సిపాలిటీలలో ప్రచురించిన ఓటరు జాబితా పై ఈనెల 5 వరకు అభ్యంతరాలను స్వీకరించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాకు సంబంధించి మున్సిపాలిటీలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు.



# చైర్మన్ కి జ్ఞాపిక బహూకరణ

నూతనకల్.. జనవరి 02 ప్రజాజ్యోతి:నూతన సంవత్సరం సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డిని మండల కేంద్రంలోని వారి నివాసంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మండల సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు మాదాసు దయాకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కోపరేటివ్ సొసైటీల్లో నామినేటెడ్ విధానం రద్దు చేసి ఎన్నికలు నిర్వహించాలి.. మల్లు నాగార్జున రెడ్డి

**మునగాల, జనవరి 02 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కోపరేటివ్ సొసైటీల్లో ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ విధానంలో పదవులు భర్తీ చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన సీపీఎం మండల విస్తృత స్థాయి సమావేశం చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, కోపరేటివ్ సొసైటీలను నిర్వీర్యం చేయడానికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తోందని విమర్శించారు.ఇప్పటికే రాష్ట్రంలో అనేక సహకార సంఘాలు అవినీతితో కూలిపోయాయని, అయినా ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని అన్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం ఏర్పడిన సహకార సంఘాల్లో నామినేటెడ్ విధానం అమలు చేయడం వల్ల రైతులకు మరింత నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే సహకార సంఘాల్లో నామినేటెడ్ విధానాన్ని రద్దు చేసి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, షేక్ సైదా, సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న, అనంతు గురవయ్య, తుమ్మ సతీష్, ఆడ రామకృష్ణారెడ్డి, బట్టు నాగయ్య, కృష్ణారెడ్డి, నరసయ్య, సీతారాములు, ఆరే రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృషి చేయాలి

**గ్రామస్థాయిలో అందరినీ సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది**





నల్గొండ జనవరి 02 (ప్రజా జ్యోతి ప్రతినిధి):





అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో భాగస్వాములై జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాలు, రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. జిల్లా అధికారులు జిల్లా, మండల, గ్రామస్థాయిలో అందరినీ సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా అమలు చేయాలని కోరారు.పథకాల అమలులో క్షేత్రస్థాయిలో అందరికీ న్యాయం జరిగేలా చూడాలని, అప్పుడే జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా రవాణా కమిషనర్ వాణి, తదితరులు ఉన్నారు. కాగా విద్యార్థులకు ఉపయోగపడేలా జిల్లా అధికారులు, సిబ్బంది, గజిటెడ్, టీఎన్జీవో, రెవెన్యూ సర్వీసెస్, ట్రాన్స్పోర్ట్ తదితర సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు నోట్ బుక్కులు, పెన్నులు, దుప్పట్లు, పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేక్ ను కట్ చేశారు. అంతేకాక వివిధ ఉద్యోగ సంఘాల నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరించారు.

# ఎంపీకి కలిసి శుభాకాంక్షలు తెలిపిన యాస జనతా రెడ్డి..

నూతనకల్. జనవరి 02 ప్రజా జ్యోతి :భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ లోని అంబర్ పేట క్యాంపు కార్యాలయంలో సూర్యాపేట డిసిసి వైస్ ప్రెసిడెంట్ యాస జనతా రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు .. ఈ మేరకు ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 3 వ ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రతినిధిగా కర్ల శ్రీనివాస్ ఎంపిక

మఠంపల్లి జనవరి 2 (ప్రజా జ్యోతి ) ఆంధ్ర సారస్వత పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో దివ్య నందమూరి తారక రామారావు ప్రధాన వేదికపై మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు జనవరి 3,4,5 తేదీలలో శ్రీ సత్య సాయి స్పిరుచువల్ సిటీ ప్రాంగణం ఏటుకూరు హైవే గుంటూరులో జరుగుతున్నాయి. ఈ మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రతినిధిగా మఠంపల్లికి చెందిన కవి గాయకుడు కర్ల శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ ప్రపంఛ తెలుగు మహాసభలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు,మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎంపీ లు,అధికారులు,కవులు కళాకారులు సాహితీ సంస్థల అధ్యక్షులు సాహితీ సంస్థలు పాల్గొంటారు. ప్రపంచ రికార్డుల గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ సారస్వత పరిషత్తు అధ్యక్షులు పి. రామచంద్రరాజు ముఖ్య సమన్వయ కర్త 3వ ప్రపంచ తెలుగు మహాసభలు పాల్గొంటారు. మఠంపల్లి నుంచి కర్ల శ్రీనివాస్ 3 వ ప్రపంచ తెలుగు మహాసభలు ప్రతినిధి గా ఎంపిక కావడం పట్ల బంధుమిత్రులు మఠంపల్లి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# తెలంగాణ గెజిటెడ్ అధికారుల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా మందడి ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవం

**శుభాకాంక్షలు తెలిపిన ఆర్డీఓ కృష్ణారెడ్డి, టీజీఓ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ ప్రసాద్**

భువనగిరి, జనవరి 2(ప్రజాజ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్,కమిటీ చైర్మెన్ మందడి ఉపేందర్ రెడ్డి తెలంగాణ,గెజిటెడ్ అధికారుల రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేసినారు. ఈసందర్భంగా టీజీఓ యాదాద్రి జిల్లా అధ్యక్షులు,సేకూరి జగన్ మెహన్ ప్రసాద్,మాట్లాడుతు మందడి ఉపేందర్ రెడ్డి గతంలో టీఎన్జిఓ,యూనియన్ నందు రెండు పర్యాయాలు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా మరియు గత 30,సం రాలుగా రాష్ట్ర,ఉద్యోగ సంఘాల నందు వివిధ హోదాలలో పనిచేస్తూ జిల్లాలోని ఉద్యోగుల,పెన్షనర్ల మరియు కార్మికుల సమస్యల పరిష్కారంలో జిల్లా ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ గా ఉంటూ ఉద్యోగులకు అత్యుత్తమ సేవలందించినారని తెలిపారు. అనంతరం మందడి ఉపేందర్ రెడ్డి ని జిల్లాకు చెందిన వివిధ ఉద్యోగ,సంఘాల నాయకులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజస్వ మండలాధికారి,యం. కృష్ణా రెడ్డి,టీఎన్జిఓ అధ్యక్షుడు డి. భగత్, కార్యదర్శి యం.డి. ఖదీర్,కోశాధికారి కంచనపల్లి శ్రీకాంత్, జిల్లా ట్రెసా అధ్యక్షులు ఎం. కృష్ణ కార్యదర్శి ఆర్. శ్రీకాంత్ కలెక్టరేట్ ట్రెసా అధ్యక్షులు పి. రామారావు,ప్రియాంక మేఘలత మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

### ఎస్సై చలికంటి నరేష్

గరిడేపల్లి,జనవరి02,(ప్రజా జ్యోతి): రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని కల్మలచెరువు రోడ్డులో రోడ్డు భద్రత నియమాలు, ప్రమాదాల నివారణ పై వాహన డ్రైవర్లకు శుక్రవారం రాత్రి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో అనేకమంది చనిపోయి వారి కుటుంబాలు రోడ్డున పడి ఇబ్బందులు పడుతున్న సంఘటనలు ఉన్నాయని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ప్రమాదం జరగకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడం కోసం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలని కోరారు. వాహనాలపై అధిక వేగంతో వెళ్ళవద్దని, ఆటోలలో ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించకూడదని కోరారు. రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని వాటిపై అవగాహన పెంచుకోవాలని నిబంధనలు ఉల్లంఘించకూడదని ఆయన హెచ్చరించారు. ప్రయాణ సమయంలో ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడం వాహన డ్రైవర్ బాధ్యతని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది, పలువురు వాహనాల డ్రైవర్లు, యువకులు పాల్గొన్నారు.

# పొగమంచుతో ప్రమాదాల ముప్పు - వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ జనవరి 2(ప్రజా జ్యోతి)జిల్లాలో చలికాలం నేపథ్యంలో ఉదయం మరియు రాత్రి వేళల్లో ఏర్పడే పొగమంచు కారణంగా రహదారులపై ప్రయాణిస్తున్న వాహనదారులకు స్పష్టత తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు. పొగమంచు వల్ల రోడ్డు పై వాహనాలు, పాదచారులు, జంతువులు, ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగా కనిపించవు. ముందు లేదా ఆగి ఉన్న వాహనాల మధ్య దూరాన్ని అంచనా వేయడం కష్టమవుతుంది. అయితే డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రమాదాల నివారణ కోసం వాహనదారులు ఈ క్రింది సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ గమ్యస్థానాన్ని చేరుకోవాలని ఆయన సూచించారు.



అదేవిధంగా సడన్ బ్రేకింగ్‌కు దూరంగా ఉండాలి. చలికాలంలో రోడ్లు తడిగా ఉండటం వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది. బ్రేక్‌లను నెమ్మదిగా ఉపయోగించాలి. చలికాలంలో ప్రతి వాహనదారు అప్రమత్తంగా ఉండి, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# మత్స్యకారుల మధ్య వివాదం

### పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు
### విచారణ చేస్తున్న అధికారులు
### సూర్యాపేట కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించిన ఒక వర్గం
### మంగళవారానికి విచారణ వాయిదా

చింతలపాలెం జనవరి 2 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండలం పరిధిలోని రేబల్లె గ్రామంలో మత్స్యకారుల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ వ్యవహారం పలు శాఖలకు ( రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, మత్స్యశాఖ) తలనొప్పిగా మారింది. ఏపీ కు చెందిన మత్స్యకారులు తెలంగాణలో నివసిస్తూ తమ జీవనోపాధికి భంగం కలిగిస్తున్నారంటూ రేబల్లె గ్రామానికి చెందిన కొందరు మత్స్యకారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కృష్ణానది ఒడ్డున ఉన్న పాత రేబల్లె గ్రామంలో ఏళ్లుగా మత్స్యకారులు చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మత్స్యకారులు వర్గాలుగా ఏర్పడటంతో విభేదాలు తలెత్తాయి. ఏపీ కు చెందిన కొందరు తమ ఉపాధికి ఆటంకం కలిగిస్తున్నారని, వారి వద్ద సరైన ఐడెంటిటీ ప్రూఫ్‌లు కూడా లేవని ఆరోపిస్తూ స్థానికులు పోలీస్ శాఖ, పంచాయితీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదే అంశంపై కొందరు గ్రామ మత్స్యకారులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట కలెక్టరేట్ లో వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో విలేకర్లతో మాట్లాడుతూ, రాజకీయాల కోసం మా కుటుంబాలను రోడ్డున పడవేయవద్దు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పులిచింతల ప్రాజెక్టు పరిధిలోని కృష్ణానదిని నమ్ముకుని



గత 30 సంవత్సరాలుగా తాము కుటుంబ సభ్యులతో కలిసి జీవనం సాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమను మత్స్యకారులుగా గుర్తించి లైసెన్సులు జారీ చేసిందని, ప్రతి సంవత్సరం అవి రెన్యువల్ కూడా అవుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న తమకు పునరావాసంగా ఇండ్ల స్థలాలు కూడా కేటాయించినట్లు వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. దీంతో గ్రామానికి చేరుకున్న పలు శాఖల అధికారులు విచారణ కొనసాగించారు, అయితే కొంతమంది మత్స్యకారులు అందుబాటులో లేకపోవడంతో విచారణ మంగళవారానికి వాయిదా వేశారు.

# సంబఢ్రీ ట్రేడ్ పెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

### పిల్లలను పెద్దలను ఆకర్షించేది ఎగ్జిబిషన్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 02(ప్రజాజ్యోతి):**

చిన్నపిల్లల దగ్గర నుండి ముసలి వాళ్ళ వరకు అందరిని ఆకర్షించేది ఒక ఎగ్జిబిషన్ మాత్రమే అని డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 36వ వార్డు గోపాలపురం లో సంబఢ్రీ ట్రేడ్ పెయిర్ ఎగ్జిబిషన్ వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వాణిజ్య, వ్యాపారాలకు వ్యాపార కేంద్రంగా సూర్యాపేట ఉంది అని అన్నారు. పిల్లలకు పెద్దలకు సెలవు వచ్చిందంటే ఎక్కడికన్నా వెళ్లాలి అని అనుకుంటారని కానీ మన సూర్యాపేటలో ఇంత పెద్ద ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పిల్లలను పెద్దలను ఆకట్టుకునే విధంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారని అన్నారు. ఎగ్జిబిషన్ కు కావలసిన పర్మిషన్లు అన్ని తప్పకుండా



తీసుకోవాలని తెలియజేశారు. మీరు విజయం సాధించాలని మనసారా ప్రార్థిస్తున్నానని అన్నారు. నా సహాయ సహకారాలు మీకు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఫారుక్ వచ్చిన ముఖ్య అతిథులను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కుమ్మరి కుంట్ల వేణు, చెంచాల శ్రీనివాస్,రావుల రాంబాబు, నిఖిల్ నాయుడు, మాద నవీన్ గౌడ్,కల్లూరి మురళీకృష్ణ, కుంభం రాజేందర్, మద్దె బోయిన శ్రీనివాస్,ఎగ్జిబిషన్ నిర్వాహకులు తుమ్మ అప్పిరెడ్డి, అమర్లపూడి భారసారి, అమర్లపూడి ప్రకాష్ ఉమామహేశ్వర్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని విద్యార్థి మృతి

### మృతుని పెద్దమ్మ ఫిర్యాదు మేరకు కేసు
### నమోదు రూరల్ ఎస్సై సైదా బాబు

నల్గొండ రూరల్ జనవరి 2(ప్రజా జ్యోతి)నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో గల చర్లపల్లి కి చెందిన కందుకూరు ఋషి (14) తండ్రి మహేష్, 9వ తరగతి విద్యార్థి ,గురువారం రోజున ఉదయం చర్లపల్లి నందు కాలినడకన రోడ్ దాటుతుండగా కాచిగూడ నుండి కందుకూరు కి వెళ్తున్నా ఆర్టీసీ బస్సు టిజి 09 జడ్ 0398 నెంబర్ గల, బస్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటు వచ్చి రోడ్డు దాటుతున్న ఋషిని ఢీకొనడంతో అతని రెండు కాళ్లు విరిగి, మరియు ఇతర శరీర భాగాలకు బలమైన దెబ్బలు తగిలి ,ఉస్మానియా హాస్పిటల్ లో ఈరోజు అనగా శుక్రవారం ఉదయం చనిపోయాడు. మృతుని పెద్దమ్మ కందుకూరి నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు తెలియజేశారు.



# ఘనంగా నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నల్గొండ జనవరి 2(ప్రజా జ్యోతి)**

నలగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్యఅతిథిగా హాజరైనారు జిల్లా కేంద్రంలో మదర్ థేరిస్సా నిర్మల్ హృదయ్ చారిటబుల్ ట్రస్ట్ నందు వృద్ధులకు కావలసిన నిత్యవసర వస్తువులు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం చారిటబుల్ సభ్యులు మానసిక వికలాంగులు మధ్య కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్ల పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ.. యువత రైతులకు మేధావులకు ఆదర్శంగా నిలిచిన ఎంపీ రఘువీర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని కొనియాడారు. రాజకీయాల్లో ప్రజలతో మమేకమై రాష్ట్ర రాజకీయాలను శాసించిన జానారెడ్డి రాజకీయ వారసుడుగా నేడు ప్రశంసలు అందుకుంటున్న రఘువీర్ రెడ్డి దేశంలో అత్యధికమైన మెజార్టీతో గెలుపొందారని అలాంటి నాయకుడి అడుగుజాడల్లో కాంగ్రెస్ నడుస్తుందని అన్నారు. అదేవిధంగా పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో అయాన్ష్ భార్గవ్ ట్రస్ట్ వారు నార్కెట్పల్లి చెరువుగట్టు దేవస్థానం నందు భక్తులకు అన్నదాన ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కన్నారావు ,కిన్నెర శీను, అంబటి సోమన్న, ఎండి ముంతాజ్ అలీ, సుధాకర్ చింతమల్ల, వెంకటయ్య జిల్లా వెంకటేశ్వర్లు, రాంబాబు నాయుడు, జిల్లాపల్లి పరమేష్, గౌతమ్, రాజేందర్రెడ్డి, లింగయ్య ,పుట్టా వెంకన్న గౌడ్ ,దయాకర్ గౌడ్, ముచ్చపోతుల శ్రీనివాస్, కాటం వెంకన్న, గాజుల శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, సైదులు, సంతోష్ ,శరత్, వినీత్, కౌశిక్ ,తదితరులు పాల్గొన్నారు.





# అక్రమంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహారి గోడ నిర్మాణ పనులు నిలిపివేయాలని డిమాండ్

## వార్డు సభ్యుడు గడ్డం సతీష్ గౌడ్

**ఆత్మకూరు ఎం జనవరి 2(ప్రజా జ్యోతి)**

ఆత్మకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహారి గోడ నిర్మాణ పనులు అక్రమంగా కొనసాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్కి, పాలక వర్గానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏఈ?పీఆర్ శుక్రవారం ఉదయం గోడ నిర్మాణానికి ముగ్గు వేసి పనులు ప్రారంభించారని స్థానికులు తెలిపారు. ఈ పనులను పాత సర్పంచ్ ద్వారా చేయిస్తున్నారని, దీనిపై ప్రశ్నించగా సంబంధిత అధికారులు డొంక తిరుగుడు సమాధానాలు ఇస్తున్నారని వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ పనులను వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఆధ్వర్యంలోనే పాఠశాల ప్రహారి గోడ పనులు చేపట్టాలని, దీనిపై పై అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని వార్డు సభ్యుడు గడ్డం సతీష్ కోరారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**సూర్యాపేటకు న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం**

**ఆశావాహులు ఈనెల ఐదు నుంచి దరఖాస్తులు సమర్పించాలి**

**అబ్జర్వర్ కమిటీ నిర్ణయంతో గెలుపు**

**గుర్రాలకు టికెట్ల కేటాయింపు**

**టికెట్ రాని వారు వెన్నుపోటుకు పాల్పడితే చర్యలు తప్పవు**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 02(ప్రజాజ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల సన్నాహక కమిటీ సమావేశంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు సూర్యాపేటకు న్యాయం కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల




వేణారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించేలా ముందస్తు ప్రణాళికలు రూపకల్పన చేసేందుకు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఈ సన్నాహక కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఓటర్ జాబితా విడుదలైందని ఆయా అవార్డుల నాయకులు అధికారులతో మాట్లాడి ఓటరు జాబితా పై సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. వ్యూహరచనలో వెనక పడద్దని వార్డులో ఉండి వార్డు హద్దులు ప్రజలను కలుసుకొని సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఈ నెల ఐదు నుంచి సంక్రాంతి పండుగ వరకు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. రిజర్వేషన్లు



మారే అవకాశాలు ఉంటే ఇతర వార్డులకు వెళ్లాల్సి వస్తే ఆ వార్డుల నుంచి, తమ భార్య తల్లి పేర పోటీ చేయాలని చూస్తే వారి పేరున కూడా దరఖాస్తులు సమర్పించాలన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 48 వార్డులకు సుమారు 500 పైనే అప్లికేషన్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్డుల అభ్యర్థుల ఎంపిక కోసం నాలుగు వార్డులకు సీనియర్ నాయకులతో ఒక అబ్జర్వర్ కమిటీని వేయడం జరుగుతుందన్నారు. వారు వార్డుపరంగా అభ్యర్థుల పరంగా విచారణ, సర్వేలు చేసి గెలుపు గుర్రాలకు టికెట్లు కేటాయిస్తారు అన్నారు. టికెట్ రానివారు ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వెన్నుపోటుకు లేపితే పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మున్సిపల్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రత్యేక మ్యానిఫెస్టోను విడుదల చేస్తుందని అందులో వార్డుల వారిగా చేపట్టాల్సిన విషయాలను చేర్చేందుకు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేస్తామన్నారు. వార్డుల్లో అభ్యర్థులు కానీ



నాయకులు కానీ ఎక్కడ ఎలాంటి పొరపాట్లు చేయవద్దని మనం చేసే చిన్న పొరపాటు ప్రభావం పార్టీతో పాటు ఎన్నికలపై పడుతుందన్నారు. పట్టణ అభివృద్ధి అధికార పార్టీ కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అందరూ కలసి కట్టుగా పని చేసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవయాలన్నారు.